## వైభవంగా వరలక్ష్మీ వ్రతం



తాంసిలో..



ఇచ్చోడ: పూజలు చేస్తున్న మహిళలు



జైనథ్: వరలక్ష్మీ పూజలు మహిళలు

జిల్లా వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాలను మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయమే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్లల్లో లక్ష్మీదేవి విగ్రహాలను అందంగా అలకరించి పూజలు చేశారు. పసుపు బొట్టుతో ఒక్కరికి ఒక్కరూ వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పిల్లపాపలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు. ఆలయాల వద్ద భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయకమిటీ సభ్యులు వసతులు కల్పించారు.

– సాక్షి, నెట్‌వర్క్



బజార్‌హత్నూర్: వరలక్ష్మీవ్రతం పాల్గొన్న మహిళలు



తలమడుగు: పూజలు చేస్తున్న భక్తులు



ఆదిలాబాద్: వరలక్ష్మీ పూజ ప్రారంభిస్తున్న కలెక్టర్

## క్లుప్తంగా

### పేద విద్యార్థికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: మండలంలోని పిట్టబోంగరం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి పెందోర్ విఘ్నేశ్వర్‌కు వారనాసిలోని హిందూ బనారస్ ఐఐటీ కళాశాలలో సీటు రావడంతో రాజ్‌గోండ్ సేవా సమితి ఉద్యోగ సంఘం నాయకులు శుక్రవారం పిట్టబొంగరం గ్రామపటేల్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. విరాళంగా సేకరించిన రూ. 67 వేలను విద్యార్థి తల్లిదండ్రులు పెందోర్ ఈశోక్, తుర్పబాయిలకు అందించారు. కార్యక్రమంలో నాయకులు ఆత్రం భాస్కర్, అనక దేవేందర్, క్రిష్ణరావు, శేఖర్‌బాబు, మెస్రం దేవ్‌రావ్, తుంరం జంగు, దుర్వ వెంకట రమణ పాల్గొన్నారు.

### ‘భూభారతి’ దరఖాస్తులు పరిష్కరించాలి



దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీవో స్రవంతి

తాంసి: భూభారతిలో భాగంగా వచ్చిన వివిధ దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీవో స్రవంతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. భూభారతిలో భాగంగా వచ్చిన వివిధ దరఖాస్తుల వివరాలను డిప్యూటీ తహసీల్దార్ గణేశ్ జాదవ్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని సూచించారు. ఆర్డీవో వెంట ఆర్ఐ సంతోశ్, జూనియర్ అసిస్టెంట్ రాఘువేంద్ర, సిబ్బంది ప్రశాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

### ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేయండి

ఇచ్చోడ: మండల కేంద్రంలో శనివారం నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేయాలని తుడుందెబ్బ డివిజన్ కార్యదర్శి ఆత్రం మహేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, కుమరం భీం విగ్రహానికి నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఆదివాసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

### కార్యవర్గం ఎన్నిక

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సోన్‌కాంబ్లే జితేందర్, ఉపాధ్యక్షుడిగా రాజు సవంత్, బాబాసాహెబ్ సోన్‌కాంబ్లే, ప్రధాన కార్యదర్శిగా మారుతి కాంబ్లే, కోశాధికారిగా ఉత్తం కాంబ్లేను ఎన్నుకున్నారు.

### ‘ఎమ్మెల్యేపై దాడిని ఖండిస్తున్నాం’

నార్నూర్: ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై కాంగ్రెస్ దాడిని నిరసిస్తూ.. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మిపై కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్ దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. పద్ధతి మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తొడసం నాగోరావు, ఊర్వేత రూప్ దేవ్, సయ్యద్ ఖషీం, ఫాక్స్ చైర్మన్ ఆడే సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

### సేంద్రియ సాగుతో అధిక దిగుబడి

ఇచ్చోడ: సేంద్రియ సాగుతో అధిక దిగుబడి సాధించవచ్చని బెటర్‌కాటన్ ప్రాజెక్ట్ సభ్యులు స్వప్న అన్నారు. శుక్రవారం మండలంలోని గేర్జం గ్రామంలో సేంద్రియ సాగుపై అవగాహన కల్పించారు. రోజురోజుకూ రసాయనక ఎరువులు వాడకంతో పెట్టుబడులు పెరిగిపోతున్నాయన్నారు. సహజ సిద్ధంగా తయారు చేసే సేంద్రియ పద్ధతులతో పెట్టుబడులు ఖర్చులు తగ్గించుకొని మంచి దిగుబడులు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సభ్యులు మోతీరాం, పృథ్వీరాజ్, రైతులు పాల్గొన్నారు.

### 11న నులి పురుగుల నివారణ దినోత్సవం

భీంపూర్: మండల కేంద్రంలో ఈనెల 11న నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా 19 సంవత్సరాల లోపు వయస్సు గల వారికి ఆల్బెండజోల్ మాత్రలు అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు మాత్రలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవ భవన్‌లో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు తమ సమస్యలను కంది దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు అందజేశారు.

**సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందిన నియోజకవర్గంలోని 28 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద మంజూరైన రూ.17లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

**గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

కైలాస్‌నగర్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసేవ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణంలోని కేఆర్‌కే కాలనీవాసులు, జైనథ్ మండలం కాప్రి, కూరకు చెందిన పలువురు గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పదేళ్ల తర్వాత పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వడంతో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు ఢిల్లీలో ప్రభుత్వ పెద్దలు పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ‘కాంగ్రెస్‌తోనే అభివృద్ధి’



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

బోథ్: కాంగ్రెస్‌తోనే సొనాల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం సొనాల మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు గాజుల పోతన్న, పీఏసీఎస్ డైరెక్టర్ లోలపు పోశెట్టి, జుంగాల భోజన్న, చెట్లపెల్లి అనిల్, రాందాస్, మాధవ రావు పటేల్, ప్రకాష్, లాలూరామ్, జ్ఞానేశ్వర్, లక్ష్మణ్, చరణ్, బాపూరావ్ పాల్గొన్నారు.

### ఇంటింటా జాతీయ జెండా ఎగురవేయాలి

బోథ్: సొనాల మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు బోరె రవీందర్ అధ్యక్షతన మేరా భారత్ మహాన్ హర్ ఘర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభారి జీవి. రమణ ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రతీ ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ జాతీయ భావాన్ని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్‌రూరల్: విజన్ ఇండియా మిషన్ ద్వారా ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో, ఆదిలాబాద్ జిల్లా మహిళా విద్యార్థుల కోసం మూడు నెలల ఉచిత శిక్షణను ఈనెల 12 నుంచి ప్రారంభించడం జరుగుతుందని ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోమోటివ్ షోరూం హోస్ట్, ఆటోమోటివ్ అసిస్టెంట్ టెక్నీషియన్ కోర్సులలో శిక్షణ ఉంటుందన్నారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ చదివి 18 నుంచి 26 సంవత్సరాల వారికి అవకాశం కల్పించడం జరుగుతుందున్నారు. ఆసక్తి గల వారు స్థానిక ఐటీఐ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 91779 98599 సంప్రదించాలన్నారు.

### అమరవీరులకు నివాళి

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం మాజీ ఎంపీ, రాజ్‌గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావ్ నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద స్మృతి వనం, అమరుల కుటుంబ సభ్యులకు ఇంటి స్థలాలలో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. అమరవీరుల స్తూపం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నాయకులు పెద్మకి ఆనంద్ రావ్, తుల్సిరాం, కోవ వేణుగోపాల్, మెస్రం నాగ్‌నాథ్, మడావి భీంరావ్, మెస్రం జైరాం, మెస్రం మారుతి పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నేరడిగొండ: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ స్వప్న అన్నారు. రాష్ట్రీయ బాల్ స్వస్థ్ కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) ద్వారా శుక్రవారం మండలంలోని గుత్పాల గ్రామంలో బాలికల మినీ గురుకులంలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినుల రక్త నమూనాలు సేకరించి ఆరోగ్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎ.సంతోష్, ల్యాబ్ టెక్నీషియన్ ఉత్తమ్ సింగ్, ఏఎన్‌ఎం కల్పన, ఆశ వర్కర్లు గంగామణి, గంగుబాయి, వసతి గృహ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఏఎస్‌ఎం వాణిశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

**వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి**

భీంపూర్: వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని మండల వైద్యాధికారులు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ రెసిడెన్షియల్ కళాశాలలో పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్, విస్తరణాధికారి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు రూహిదాస్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉట్నూర్ టు నిర్మల్ బస్సు సర్వీస్ ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..



బస్ ప్రారంభిస్తున్న సిబ్బంది

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ నుంచి నిర్మల్, నిజామాబాద్ జిల్లాలకు బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై గత నెల 17న సాక్షిలో ‘ప్రయాణ కష్టాలు’ అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆర్టీసీ అధికారులు స్పందించారు. శుక్రవారం ఉదయం నిర్మల్ జిల్లా కేంద్రానికి బస్సు ప్రారంభించడంతో ప్రయాణికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఉట్నూర్ నుంచి ఉదయం 7గం. లకు బయలుదేరి నిర్మల్ 10గంటలకు చేరుతుంది. నిర్మల్ నుండి 10.30కు బయలుదేరి 1.30కు ఉ ట్నూర్ చేరుకుంటుంది. ఉట్నూర్ నుంచి 2గంటల కు బయల్దేరి 5గంటలకు నిర్మల్ చేరుకొని, తిరుగు ప్రయాణం 5గంటలకు స్టార్ట్ అయ్యి 8 గంటలకు ఉట్నూర్ చేరుకుంటుంది సిబ్బంది పేర్కొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: పీఆర్టీయూ తెలంగాణ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణకుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఉపాధ్యాయుడు తొడసం కై లాష్ పీఆర్టీయూ సంఘంలో చేరగా, ఆయనను శాలువాతో సన్మానించి సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింహ స్వామి, గౌరవ అధ్యక్షుడు గోవర్ధన్, భాస్కర్, బాల్‌చందర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

### పశువులు పట్టివేత

ఆదిలాబాద్‌రూరల్: పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై ఆదిలాబాద్ రూరల్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని బొక్కల్‌గూడకు చెందిన వాహన డ్రైవర్ ఫజల్ హుస్సేన్, యజమాని షకీల్ మూడు పశువులను బేల మండలంలోని మారుగూడా నుంచి ఆదిలాబాద్‌కు అక్రమంగా రవాణా చేస్తున్నారు. పక్కా సమాచారం మేరకు పట్టణ శివారులోని బంగారుగూడ వద్ద వాహనాన్ని స్వాధీనం చేసుకొని పశువులను గోశాలకు తరలించినట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు.

### మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్‌పై దాడి

ఆదిలాబాద్‌టౌన్: మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్ సతీష్‌పై దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. అనుకుంటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ విధుల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ట్రాక్టర్‌లో చెత్తను డంపింగ్ యార్డుకు తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో మసూద్ చౌక్‌లో ఓ చెత్త ముళ్లె కింద పడింది. దీంతో అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు షర్జిల్, అవేజ్, ట్రాక్టర్‌ను ఆపి డ్రైవర్‌పై దాడికి దిగారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

### యువతి అదృశ్యం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని రిక్షా కాలనీకి చెందిన 19 ఏళ్ల యువతి అదృశ్యమైంది. రిమ్స్‌లో ఎంపీహెచ్‌డబ్ల్యూ శిక్షణ పొందుతుంది. శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్ వెళ్తున్నానని తల్లికి ఫోన్ చేసి చెప్పి, ఫోన్ స్విచ్‌ఆఫ్ చేసింది. తండ్రి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కరుణాకర్ రావు తెలిపారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి



ఆడే గజేందర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

నేరడిగొండ: నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీమార్కండేయ స్వామి ఆలయం నిర్మాణ దశలో ఉందని, ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని శుక్రవారం కమిటీ సభ్యులు ఆడే గజేందర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. మార్కండేయ ఆలయ అభివృద్ధికి రూ.10లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెంట భోజన్న, ఆడేపు రమేశ్, మల్లేష్, కొక్కుల సత్యనారాయణ, కొక్కుల గంగాధర్, నరేశ్, నర్సయ్య, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ఎండీ సద్దాం పాల్గొన్నారు.

**పరామర్శ**

కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ మండలంలో పలువురు బాధితులను పరామర్శించారు. శుక్రవారం వడూర్ మాజీ ఎంపీటీసీ ఉప్పు పోశెట్టి, అదే గ్రామానికి చెందిన షేక్ నాసిర్‌ల నివాసాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు**

తలమడుగు: కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్‌లో చేరగా.. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు., భూమన్న, లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ గణేష్ రెడ్డి, బాబన్న, వెంకన్న యాదవ్, గోర్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

భీంపూర్: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని వాడేగాం, కరంజి, గోముత్రి గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయనను నేరడిగొండలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నాయకులు దేవారెడ్డి, నారాయణ రావు, మల్లేష్, తుడి కిషన్, అరుణ్, పుల్చంద్, ఆడే శ్యాం రావు, శంభు, మారుతి, ఆనంద్ రావు పాల్గొన్నారు.

## ట్యాంకుబండ్‌పై సాయన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలి



జయంతిలో పాల్గొన్న ముదిరాజ్‌లు

ఆదిలాబాద్‌రూరల్: చరిత్రకారుల మరిచిన బహుజన పోరాటయోధుడు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని నడిపి, పేద ప్రజలకు అండగా నిలిచిన ముదిరాజు ముద్దుబిడ్డ, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించాలని ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఆయన జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దారవేణి రాము, దర్శ రవి, సంతోష్, బొజ్జ నారాయణ, సలేంద్ర శివయ్య, బొమ్మెన లక్ష్మన్న, పోచన్న, బుట్టి శివకుమార్, నగేష్, రాజేష్, దాసరి రాము, కొండ వెంకటి, బొమ్మన పోచన్న, ఇండ్ల భూమన్న, ఓరుగంటి శ్రీనివాస్, దర్శ శ్రీనివాస్, ఇండ్ల గణేష్, శ్రీకాంత్, ఈగల పోచ్చన్న పాల్గొన్నారు.

### కేంద్రం మంత్రులను కలిసిన ఎంపీ



కేంద్ర మంత్రితో ఎంపీ గోడం నగేశ్

ఆదిలాబాద్: కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, జుయెల్ ఓరం, గజేంద్ర సింగ్ షెకావత్‌లను ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ శుక్రవారం ఢిల్లీలో కలిశారు. ఆదిలాబాద్ జిల్లాలో నవోదయ పాఠశాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు విన్నవించారు. సిర్పూర్ (యూ) లో గిరిజన ఏకలవ్య మోడల్ స్కూల్ మంజూరు చేయాలని, బాసర సరస్వతి అమ్మవారి ఆలయాన్ని ప్రసాద్ పథకంలో చేర్చాలని విన్నవించారు.

### ల్యాప్‌టాప్ అందజేత

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ మండలంలోని గిరిజన విద్యార్థికి శుక్రవారం ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ల్యాప్‌టాప్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైనూర్ మండలం శివనూర్ గ్రామానికి చెందిన రాథోడ్ పవన్ జేఈఈ మెయిన్స్ చదవుల కోసం వారి తల్లిదండ్రుల సమక్షంలో ల్యాప్‌టాప్ అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.

### మానవ జాతికి మూలం ఆదివాసీలే



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్: మానవ జాతికి మూలం ఆదివాసీలేనని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆదివాసీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను మళ్లీస్తుందని ఆరోపించారు.

**ఆధునాతన పద్ధతులు అవలంబించాలి**

వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునాతన పద్ధతులను రైతులు అవలంబించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. వ్యోమిక్ డ్రోన్స్ కంపెనీ ఆధ్వర్యంలో డ్రోన్‌ల వినియోగానికి సంబంధించిన శిక్షణను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు.

## సంక్షిప్త వార్తలు

**సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించాలి**

నేరడిగొండ: సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ మహిళ సమితి కోకన్వీనర్ శ్రీవాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు.

**అవకతవకలు వెలికితీసేందుకే ప్రజావేదిక**

జైనథ్: మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ రవీందర్ మాట్లాడుతూ.. గత సంవత్సరంగా నిర్వహించిన పనులకు సంబంధించి, నేడు ప్రజావేదిక నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీడీ కుటుంబరావు, ఎంపీడీవో మహేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

**అసైన్డ్ భూములు కాపాడాలి**

కైలాస్‌నగర్: జిల్లాలో అన్యాక్రాంతమైన ఎస్సీ కార్పొరేషన్ భూములను లబ్ధిదారులకు తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు కోరారు. శుక్రవారం కలెక్టర్ రాజర్షి షాను తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అక్రమంగా పట్టాలు చేసుకుని, లేఔట్ చేసి భూమిని అనుభవిస్తున్న వారి నుంచి స్వాధీనం చేసుకునేలా దర్యాప్తు చేయాలన్నారు.

**కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం**

కైలాస్‌నగర్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 26వ వార్డు బడ్కా మహల్లా ఖిలా కాలనీలో కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నాయకులు గిమ్మ సంతోష్, జహీర్ రంజానీ, షేక్ ముజాహిద్, షౌకత్ అలీ, జీషన్ అలీ పాల్గొన్నారు.

**లంపీస్కిన్ నివారణకు చర్యలు**

బజార్‌హత్నూర్: పశువులకు వర్షాకాలం సోకే లంపీస్కిన్ నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పశువైద్యాధికారి పర్వేజ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండలంలోని గిర్నూర్ గ్రామంలో పశువులకు లంపీస్కిన్ నివారణ టీకాలు, నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మారుతి, దుర్గాజీ, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

**డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడొద్దు**

ఆదిలాబాద్‌టౌన్: వాహనదారులు డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడొద్దని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, క్షేమంగా ఇంటికి చేరాలన్నారు.

## బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ ప్రజ్ఞ

ఇచ్చోడ: ప్రధానమంత్రి జీవోన జ్యోతి బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇచ్చోడ ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ ప్రజ్ఞ కోరారు. శుక్రవారం మండలంలోని నవేగావ్ గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి, చిన్న, సన్నకారు రైతులకు కేంద్ర ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో రాథోడ్ ఈశ్వర్, నవేగావ్ మాజీ సర్పంచ్ ముండే పాండురంగ్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.